epaper.manachourasta.com

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 14 | బుధవారం, 10 డిసెంబర్ 2025



# కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

‘కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు తమకు పట్టం కట్టారు.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెవేరుస్తూ.. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారు..’ అని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం
- సోనియమ్మ వల్లే తెలంగాణ..
- పార్టీ నష్టం జరుగుతుందని తెలిసినా రాష్ట్రాన్నిచ్చింది..
- జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి



## అవినీతి కన్నా.. అడుక్కోవడం మిన్న..

- అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బిచ్చగాళ్లతో ర్యాలీ

అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న.. అని పేర్కొంటూ మంగళవారం హనుమకొండలో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. బిచ్చం తో జీవనం సాగించేవారు ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ,లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



## ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

జనగామ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షా లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సీఈఓ జడ్పీ మాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి





# కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం
- సోనియమ్మ వల్లే తెలంగాణ ఏర్పాటు
- పార్టీ నష్టం జరుగుతుందని తెలిసినా రాష్ట్రాన్నిచ్చింది
- జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** 'కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు తమకు పట్టం కట్టారు.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెవేరుస్తూ.. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారు..' అని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అంతకుముందు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధన్వంతి మాట్లాడుతూ తాను పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి ప్రోగ్రామ్ సోనియమ్మ జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, రాష్ట్రం ఇస్తే తెలంగాణలో పార్టీకి నష్టం జరుతుందని తెలిసి కూడా వెనుకడుగు వేయలేదన్నారు. సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు చిరకాలం రుణపడి ఉంటారన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

### మాటనిల బెట్టుకున్న సీఎం

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అములు చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎంగా చరిత్రలో నిచిపోతారని ధన్వంతి అన్నారు. గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను అప్పుల పాలు చేసిందని, కొత్త రాష్ట్రంలో ఆ పార్టీ ఐదుగురు నేతలు తప్ప ఎవరూ బాగుపడలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను రెండేళ్లలో పూర్తి చేసిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని, అలాగే జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తను కలుపుని వెళ్తానని ధన్వంతి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్లు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మార్కెట్ డైరెక్టర్ బొట్ట నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నేతలు డాక్టర్ సి.హెచ్ రాజమౌళి, డాక్టర్ కృష్ణ, వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీను, జక్కుల అనిత, ఉడుత రవి, చిర్ర హనుమంతారెడ్డి, మిద్దెపాక స్టాలిన్, మైనార్టీ నేత జమాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని, పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం మండలంలోని వెలికట్ట, ఫతేపురం, పోలేపల్లి, మడిపల్లి, సోమారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు సోమారపు పూలమ్మ, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పయ్యావుల కళావతి, వెన్నెం సోమిరెడ్డి, చింతకుంట్ల పారిజాతం గెలుపు కోసం ఆయా గ్రామ పంచాయతీలలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో ఝాన్సీ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సంక్షేమ పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీపై ఉందని అభివృద్ధి చేసే బాధ్యత మాకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్, వివిధ గ్రామాల ఇన్చార్జులు పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహేష్ యాదవ్, లక్ష్మి, రాణి, సిరికొండ లక్ష్మి ,గ్రామ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, దేవేందర్ రాజు, ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, వెంకన్న, ఆకుల రవి, గిరిధర్ పాల్గొన్నారు.

# సౌండ్ పొల్యూషన్ చేస్తే కఠిన చర్యలు

### జనగామ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఉత్తర్వుల మేరకు ఎస్‌హెచ్‌వో జనగామ సత్యనారాయణ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చెన్నకేశవ ట్రాఫిక్ సిబ్బందితో కలిసి జనగామ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఆరు రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలను గుర్తించి వాటి నుంచి సైలెన్సర్ సీజ్ చేసి వాహన యజమానులకు జరిమానా విధించారు. పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.



### ముల్కనూరు మోడల్ స్కూల్ విద్యార్థి

# శ్రీనిధికి స్వర్ణ పతకం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించబడిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్, ఖేలో ఇండియా అస్మిత వెస్ట్ జోన్ సెలెక్షన్స్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ముల్కనూరు మోడల్ స్కూల్‌కు చెందిన గొల్లెన శ్రీనిధి అండర్ 15 -42 కేజీల విభాగంలో పాయింట్ ఫైట్ కేటగిరీలో తొలి స్థానాన్ని అందుకొని స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో ఆమె వెస్ట్ జోన్ స్థాయికి ఎంపిక కాగా, రాబోయే రోజుల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో జరగనున్న అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతినిధ్యం చేయనుంది. విద్యార్థినికి శిక్షణ అందించిన కోచ్ సిరిగిరి సాంబశివ మాట్లాడుతూ శ్రీనిధి ప్రతిభ, కృషి, క్రమశిక్షణ ఈ విజయానికి కారణమన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించే సామర్థ్యం ఆమెకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ముజీబుర్ రహ్మాన్, అధ్యాపక బృందం విద్యార్థిని శ్రీనిధి, కోచ్ సాంబశివలను అభినందించారు.

# ఊరు బాగు కోసం ముందుంటాను

## – సర్పంచ్ అభ్యర్థి గోపాల్



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా వీరభద్రనగర్ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కొర్ర గోపాల్ గ్రామాభివృద్ధి పట్ల తన కట్టుబాటును స్పష్టంగా వెల్లడించారు. ప్రజలు ఇచ్చే ఓటు కేవలం పదవికి కాదు, గ్రామ భవిష్యత్తు నిర్మాణానికి అని భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం తన బాధ్యతగా భావించి, గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి 5 గుంటల సొంతంగా స్థలాన్ని కొనుగోలు చేసి దానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఘట్టం సమావేశానికి హాజరైన గ్రామస్తులను ఉత్తేజపరిచింది. తన కుటుంబం గ్రామానికి సేవ చేసిన చరిత్రను గుర్తుచేసుకుంటూ, గోపాల్ మాట్లాడుతూ, "నా తండ్రి మంక్యా నాయక్ ప్రజల కోసం, తండా అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారు. అదే స్ఫూర్తిని నేను కొనసాగిస్తున్నాను. పదవి వచ్చినా రాకపోయినా సేవే ధ్యేయం" అని పేర్కొన్నారు. గ్రామంలో అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, ముఖ్యంగా రోడ్లు, శుద్ధమైన త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని తెలిపారు. ఇప్పటికే తండా నుండి ముత్తారం తండాకు వెళ్లే రహదారి నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేసి అధికారులకు తీసుకెళ్లినట్లు చెప్పారు. అదేవిధంగా తండాలో సబ్ స్టేషన్ ఏర్పాటు, త్రాగునీటి లైన్ల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టనున్నట్లు వివరించారు. "గ్రామం అభివృద్ధి చెందితేనే ప్రతి కుటుంబం అభివృద్ధి అవుతుంది. రాజకీయాల కోసం కాదు, గ్రామం కోసం పోటీ పడుతున్నాను. ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో వీరభద్రనగర్ నిలువగా కృషి చేస్తాను" అని గ్రామ ప్రజలను కోరారు. సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత ఆయన సంకల్పాన్ని అభినందించారు. గ్రామంలో ఈ ప్రకటన చర్చనీయాంశమైంది.



# ఉద్యమకారులను గెలిపించాలి

## జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** సర్పంచ్ ఎన్నికల మొదటి విడత గ్రామాల్లో చివరి రోజు ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో మంగళవారం లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో జనగామ జిల్లా JAC కన్వీనర్ మంగళంపల్లి రాజు ప్రచారం చేశారు. పార్టీలకు అతీతంగా జనగామ జిల్లా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు మద్దతుగా JAC ఎన్నికల ప్రచారం చేస్తుందని నేలపోగుల సర్పంచ్ అభ్యర్థిగా గుగ్గిళ్ల రేణుక నర్సయ్యను గెలిపించాలని JAC పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నేలపోగుల SC కాలనీ, బుడగ జంగాల కాలనీలో ప్రచారం నిర్వహించి పాటతో ఉద్యమం చేసిన నర్సన్నకు ప్రజలు అండగా నిలబడి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో JAC నాయకులు గన్ను కార్తీక్, ఆసర్ల సుభాష్, తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రలోభాలకు లొంగకండి

## మత్స్యకారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు

**యాదాద్రి, మన చౌరాస్తా :** ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు బోయిని నాగరాజు సూచించారు. మంగళవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఓటర్లుఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వెయాలని, ప్రజల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలని తెలియజేశారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే బాధ్యతాయుతమైన నాయకత్వం చాలా అవసరం అని మంచి సర్పంచి, వార్డు సభ్యులను ఎన్నుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవాలని సూచించారు. మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కొందరు మద్యం. డబ్బు. బహుమతులు వంటి ప్రలోభాలతో ప్రజల ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారని అన్నారు. వాటి లొంగొద్దు అన్నారు. ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు మన బాధ్యత కూడా అని, ఓటర్లకు విలువైన సూచనలు అందించారు.



# ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతుగా..

**మద్దూరు, మన చౌరాస్తా :** మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ యువ నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ చోరీ నివారణ చేయాలని చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా సంతకాల సేకరణ చేసి ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దాసరి పద్మా రెడ్డి పాల్గొన్నారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షర శక్తి, మద్దూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నెరవేర్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు చౌకత్ అలీ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు, సీనియర్ నాయకులు తాజ్ మహమ్మద్, ముంతాజ్దీన్, ప్రభాకర్, మల్లయ్య పాల్గొన్నారు.




# చైన్ స్నాచింగ్ కేసులో ఒకరి అరెస్టు

**కొమురవెల్లి, మన చౌరస్తా :** కొమురవెల్లి గ్రామంలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును కొమురవెల్లి పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్టు చేశారు. గత నెల 29న ఓ మహిళ మెడలోనుంచి చైన్ స్నాచింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణను ప్రారంభించారు. విచారణలో భాగంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, ఆధారాలను సేకరిస్తూ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నమ్మకమైన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడు తిగుళ్ల రాజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా జ్యూడిషియల్ రిమాండ్‌లోకి పంపించారు.

# మల్లన్న ఆలయానికి జిరాక్స్ మిషన్ బహూకరణ




**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మల్లన్న దేవాలయానికి మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొమురవెల్లి శాఖ వారు రూ. 95 వేల విలువ గల జిరాక్స్ మిషన్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టంకశాల వెంకటేష్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ సుధాకర్, రీజినల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, ఆర్ ఓ సిబ్బంది కిరణ్, రాజేష్, కొమురవెల్లి శాఖ మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్, పృథ్వీ, మహేష్ పాల్గొన్నారు.




## ‘ఉస్తాద్’ పాటలపై

# ఫ్యాన్స్ ఆసక్తి

పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. ‘జల్సా’ పాటలన్నీ సూపర్ హిట్టే. ‘గబ్బర్ సింగ్’ అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. ‘సర్దార్ గబ్బర్ సింగ్’ సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్పీతో మంచి రాపో ఉంది. అందుకే ‘ఉస్తాద్’ లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా ‘దేఖ్‌లేంగే’ రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. ‘స్టెప్పేస్తే భూకంపం’ అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్%ౌ% ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా %`%ఉస్తాద్%`% ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో %`%ఉస్తాద్%`%ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**